RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

సోమవారం 19 అక్టోబర్ 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 403 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీకి అడుగు

- తొలి విడతలో ప్రత్యక్ష నియామకాలకు ప్రభుత్వం అనుమతి
- ఉస్మానియా యూనివర్సిటీలో అత్యధికంగా 252 పోస్టులు
- కాకతీయ, శాతవాహన వర్సిటీల్లో చెరో 49 పోస్టులు
- పాలమూరు యూనివర్సిటీలో 45 పోస్టుల భర్తీ
- అంబేద్కర్ ఓపెన్, తెలుగు వర్సిటీల్లో చెరో 16 పోస్టులు
- తెలంగాణ యూనివర్సిటీలో రెండు పోస్టులు
- నియామక ప్రకటనల జారీకి తక్షణ చర్యలు

హైదరాబాద్

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 429 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తొలి విడతలో భాగంగా చేపట్టనున్న ఈ నియామకాలతో ఉన్నత విద్యారంగంలో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయనే ఆశాభావం - మిగతా3లో

ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారికి శిక్ష తప్పదు

- ఓటు చోరీకి మోదీ ప్లాన్.. అమిత్ షా అమలు
- సీఈసీ ద్వారా కార్యరూపం
- గోవాలోని మర్గావ్‌లో జరిగిన కాంగ్రెస్ గోయ్ రక్షోన్ యాత్రలో రాహుల్ గాంధీ
- కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజ్యాంగాన్ని పరిరక్షించే శక్తి
- ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్‌లను వదిలిపెట్టేది లేదు

ఫ్యూచర్‌సిటీకి సీఎం రేవంత్

- ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ప్రారంభించనున్న సీఎం
- ఇబ్రహీంపట్నంలో మధ్యాహ్నం 3.30 గంటలకు కార్యక్రమం
- యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని సందర్శించనున్న రేవంత్‌రెడ్డి
- ఎన్‌ఐయూఎం క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన
- ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో సమీక్ష
- శాంతిభద్రతల బలోపేతానికి కొత్త కమిషనరేట్

హైదరాబాద్

తెలంగాణలో భవిష్యత్ నగర నిర్మాణం, శాంతిభద్రతల పరిరక్షణ, యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సోమవారం (అక్టోబరు 19) ఫ్యూచర్‌సిటీలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ప్రారంభించడంతో పాటు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని సందర్శించనున్నారు. అలాగే, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్‌ఐయూఎం) క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఫ్యూచర్‌సిటీ అభివృద్ధికి సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక, సాంకేతిక, విద్యా రంగాల అభివృద్ధికి - మిగతా3లో

సౌదీ అరేబియాలోని భారతీయులకు అలర్ట్

- భద్రతా నిబంధనలు పాటించాలంటూ ఆదేశం
- హౌతీ తిరుగుబాటుదారుల దాడులతో సౌదీలోని భారతీయ కార్యాలయం అడ్వైజరీని జారీ
- అత్యవసర హెచ్చరికలు వస్తే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచింది

టామ్‌కామ్ వ్యవహారంపై సీఐడీ విచారణ జరిపించాలి

- జర్మనీలో ఉద్యోగాల పేరుతో 75 మంది యువతకు మోసం చేశారని ఆరోపణ..
- ఒక్కొక్కరి నుంచి రూ.4.5 లక్షలు వసూలు చేశారని విమర్శ
- వసూలు చేసిన డబ్బులు తిరిగి చెల్లించాలి..
- బాధితులకు నష్టపరిహారం అందించాలి..
- ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

హైదరాబాద్

జర్మనీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ టామ్ కామ్ ద్వారా నిరుద్యోగ యువతను మోసం చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి చెందిన 75 మంది యువత నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.4.5 లక్షల చొప్పున వసూలు చేసి రెండేళ్లుగా ఉద్యోగాలు కల్పించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. కొందరు యువత తమ పుస్తెలతాళ్లు సైతం తాకట్టుపెట్టి డబ్బులు చెల్లించినా, ఇప్పటివరకు కనీసం ఒక్క ఇంటర్వ్యూ కూడా నిర్వహించలేదని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఆయన ఎక్స్ వేదికగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. టామ్‌కామ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బాధితుల నుంచి వసూలు చేసిన ప్రతి పైసాను వెంటనే తిరిగి చెల్లించాలని, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ విలువైన సమయాన్ని కోల్పోయిన యువతకు నష్టపరిహారం అందించాలని కోరారు. మోసపోయిన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని అన్నారు. - మిగతా3లో

అంబరాన్నంటిన సంబురాలు

ఆడపడుచుల ఆటపాటలతో మార్మోగిన తెలంగాణ!

తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు!

- పూల పండుగకు పల్లెపల్లెనా పండుగ శోభ..
- ఆటపాటలతో మార్మోగిన తెలంగాణ
- ట్యాంక్‌బండ్‌పై మహా బతుకమ్మ ర్యాలీ..
- 700 మంది కళాకారులు, 600 మందికిపైగా మహిళల సందడి
- పూల సోయగాలు.. జానపద గీతాలు.. తెలంగాణ అంతటా పండుగ కోలాహలం!

హైదరాబాద్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు జరుపుకునే ఈ పండుగలో భాగంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు, యువతులు, చిన్నారులు చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, వలయాకారంలో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. గ్రామాలు, పట్టణాలు పూల సోయగాలతో కళకళలాడగా, ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపించింది. తెలంగాణ అస్తిత్వాన్ని, ఆడపడుచుల ఆత్మీయతను, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే బతుకమ్మ సంబురాలు - మిగతా3లో

సీఈసీని ఎవరూ కాపాడలేరు

- వెంటనే సర్‌ను నిలిపివేయాలి
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందే
- ఎన్నికల సంఘం వ్యవస్థలో సమూల మార్పులు చేపట్టాలని కాంగ్రెస్ మరోసారి డిమాండ్

మా తీర్పు కాగితాలకే పరిమితం కావాలా?

- రుతుక్రమ ఆరోగ్యంపై రాష్ట్రాల నిర్లక్ష్యం
- సుప్రీం కోర్టు సీరియస్
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద రుతుక్రమ ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించిన చారిత్రాత్మక తీర్పు అమలుపై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నిర్లక్ష్యంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం

ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు

- నీటి వృథాను అరికడితేనే సంక్షోభానికి కళ్లెం!
- ఎల్‌నినో పరిస్థితుల్లో రానున్న రోజుల్లో నీటి కొరత తలెత్తే అవకాశం ఉంది
- ఈ నేపథ్యంలో నిపుణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచిస్తున్నారు

సోమవారం 19
అక్టోబర్ 2026
మహాన్ న్యూస్

నారాయణ దత్తు తివారి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులు కర్నాటి మనోహర్

నారాయణ దత్తు తివారి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి స్కూల్ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 18 అక్టోబర్ 1925 రోజున మరణము 18 అక్టోబర్ 2018 భారత జాతీయ కాంగ్రెస్ రాజకీయ నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్గా మూడు పర్యాయాలు ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ముఖ్య మంత్రిగా పనిచేశాడు చివరి 2007 ఆగస్టు 19న ఆంధ్రప్రదేశ్ గవర్నర్గా నియమితులయ్యారు ఆగస్టు 22న గవర్నర్గా ప్రమాణ స్వీకారం చేశాడు డిసెంబర్ 26 2009న గవర్నర్ కి రాజీనామా సమర్పించినారు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పదవీకాలం 2007 డిసెంబర్ 26 నుండి 2009 వరకు విదేశీ వివరాలు శాఖ మంత్రి పదవి కాలం 1986 నుండి 1987 వరకు ముఖ్యమంత్రి ఉత్తరప్రదేశ్ పదవీకాలం 1976 మరియు 1977 మరియు 1984 మరియు 1985 మరియు 1999 మరియు 1989 ముఖ్యమంత్రి ఉత్తరాఖండ్ పదవీకాలం 2002 నుండి 2007 వరకు వ్యక్తిగత వివరాలు 18 అక్టోబర్ 1925 రోజున బాలుటి గ్రామం జిల్లా లో జన్మించినాడు మరణము 18 అక్టోబర్ 2018 మన స్థలం కొత్త ఢిల్లీ రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నివాసం హైదరాబాద్ ఆంధ్ర ప్రదేశ్ మొత్తం హిందూ రాజకీయ జీవితం 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత తరువాత పీవీ నరసింహారావు కు వ్యతిరేకంగా మరి ఆ తరువాత ఎండి తివారి నాయకత్వంలో అక్షర భారత ఇంద్ర కాంగ్రెస్ తివారి పేరుతో తిరుగుబాటు కాంగ్రెస్ స్థాపించబడింది పితృత్వ వివాదం 1967 నుండి 1980 మధ్య కివారి పార్లమెంటు సభ్యుడు కేంద్ర మంత్రిగా ఢిల్లీలో ఉన్నాడు 1967లో యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్న తివారి 3 కృష్ణ మీనన్ మార్గంలో ఉన్న అప్పటి కేంద్ర మంత్రి షేర్సింగ్ ఇంటికి తరచూ వెళ్తుండేవాడు ఆ తరుణంలో షేర్సింగ్ కూతురు. ఉజ్వలకు తివారితో ఏర్పడిన సన్నిహిత సంబంధము వారి కుమారుడు రోహిత్ శంకర్ పుట్టుకకు దారి తీసింది 2008లో 29 ఏళ్ల వయసులో రోహిత్ తనను కొడుకుగా గుర్తించాలని తివారిపై ఢిల్లీలో ఉన్నత న్యాయస్థానంలో దావా వేసినాడు కోర్టు నోటీసుకు జవాబిస్తూ తివారి తను రోహిత్ తండ్రి నన్న అభియోగాన్ని ఖండించినాడు రోహిత్ కోరినట్లు డిఇఎన్ఏ పరీక్షకు అంగీకరించలేదు 2008లో రోహిత్ శేఖర్ తనను కొడుకుగా గుర్తించాలని ఎండి తివారిపై ఢిల్లీ ఉన్నత న్యాయస్థానంలో దావవేసినాడు అయితే తివారి మాత్రం తను రోహిత్ తండ్రి నన్న అభియోగాన్ని ఖండించడమే గాక డిఎన్ఏ పరీక్ష కూడా మొదట అంగీకరించలేదు అయితే కోర్టు కల్పించుకోవడంతో రోహిత్ విజయం సాధించినాడు రోహిత్ శేఖర్ తన కుమారుడినని శివాని ఒప్పుకున్నాడు సెక్స్ కుంభకోణం రాజ్ భవన్ లో తివారిపై సెక్స్ కుంభకోణం జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి విషయం దేశవ్యాప్తంగా ఆందోళన గురిచేసింది ఈ విషయంలో నిజానిజాలు తెలుసుకొని నివేదిక పంపవలసిందిగా ఐపి అధికారులను ఆదేశించినారు నివేదిక అందిన వెంటనే

రాజీనామా చేయమని కాదంటే భర్తను తప్పదని ఢిల్లీ పెద్దలు ఆదేశించడంతో తివారి ప్యాక్స్ ద్వారా రాజీనామాలేఖను పంపినాడు అయితే ఆరోగ్య కారణాలను దృష్టిలో పెట్టుకుని గవర్నర్ పదవికి రాజీనామా చేస్తున్నానని శ్రీవారి ఆ లేఖలో పేర్కొనడం విశేషం ఈరోజు వెండి తివారి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిలభారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షులు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

టంగుటూరి అంజయ్య గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

టంగుటూరి అంజయ్య గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 16 ఆగస్టు 1919 రోజున మరణము 19 అక్టోబర్ 1986 రోజున రామాయంపేట శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏడవ ముఖ్యమంత్రిగా అతను 1980 అక్టోబర్ నుండి 1982 ఫిబ్రవరి వరకు 16 నెలలపాటు ముఖ్యమంత్రిగా పని చేసినాడు ఏడవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి 11 అక్టోబర్ 1980 నుండి 24 ఫిబ్రవరి 1982 వరకు పదవీకాలం పార్లమెంటు సభ్యులు సికింద్రాబాద్ 31 డిసెంబర్ 1984 నుండి 27 నవంబర్ 1986 వరకు వ్యక్తిగత వివరాలు జననము 16 ఆగస్టు 1919 రోజున భానూరు మెదక్ డిస్ట్రిక్ట్ తెలంగాణ రాష్ట్రం భారతదేశ మరణము 19 అక్టోబర్ 1986 రోజున 67 సంవత్సరముల వయసులో మరణించినాడు రాజకీయ పార్టీ భారత్ జాతీయ కాంగ్రెస్ పార్టీ జీవిత భాగస్వామి టంగుటూరి మణెమ్మ సంతానం ఒక కుమారుడు నలుగురు కుమార్తెలు నివాసం భానూరు మెదక్ జిల్లా హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో జీవిత విశేషాలు టి అంజయ్య గా సుపరిచితుడైన టంగుటూరి అంజయ్య అలియాస్ తాళ్ల రామకృష్ణారెడ్డి 16 ఆగస్టు 1919 రోజున హైదరాబాద్లో జన్మించినాడు అంజయ్య తండ్రి పాపిరెడ్డి సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని భానూరు గ్రామం అయితే వారి కుటుంబం హైదరాబాద్ లో స్థిరపడింది అంజయ్య వెనుకబడిన కులానికి లేదా దళిత వర్గానికి చెందిన వారిని లేదా గౌడ కులం రెడ్డి కులం వారితో సాహిత్యం ఏర్పరచుకున్నారని తన పేరును రామకృష్ణారెడ్డి అని మార్చుకున్నారని తన ముఖ్యమంత్రి పదవి కాలానికి రాజకీయంగా శక్తివంతమైన రెడ్డి సంఘం మద్దతు పొందడానికి రెడ్డి కులస్తులతో వైవాహిక సంబంధాలు కుదుర్చుకున్నారని అతనిపై ఆరోపణలు ఉన్నాయి అంజయ్య సుల్తాన్ బజార్ ఉన్నత పాఠశాలలో మెట్రిక్యులేషన్ వరకు చదువుకున్నాడు వారి కుటుంబం ఆర్థిక పరిస్థితుల కారణంగా తరువాత ఉన్నత చదువులు అభ్యసించడం లేదు హైదరాబాద్ ఆల్విన్ పరిశ్రమలో ఆరువనాలు 24 పైసలు కూలీల జీవితం ప్రారంభించిన అంజయ్య కార్మిక నాయకునిగా ఎదిగి ఆ తరువాత కేంద్ర కార్మిక మంత్రి అయ్యాడు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అంజయ్య మెదక్ జిల్లా రామాయంపేట నియోజకవర్గం నుండి రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనాడు అంజయ్య తన ప్రారంభ జీవితంలో చాలా కష్టాలను ఎదుర్కొన్నాడు ఇది అతనిని సామాజిక న్యాయం కోసం పోరాట యోధునిక చేసింది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాజకీయాలకు అనుగుణంగా పనిచేశాడు 1980లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వంలో అసమతి ఉధృతమై అవినీతి ఆరోపణలు పెరగడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వర్గం ఆయనను తొలగించి కేంద్రంలో ఇందిరాగాంధీ మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేస్తున్న అంజయ్యను ముఖ్యమంత్రిగా నియమించింది అతను మరణించారని తర్వాత 11 అక్టోబర్ 1980 నుండి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించినాడు మరి చెన్నారెడ్డి మంత్రివర్గంలో 15 మంది అస్సామతి వాదులకు పదవులు ఇవ్వవలసి వచ్చింది పార్టీలో సొంత వర్గం అంటూ లేని అంజయ్య వివిధ వర్గాల వారికి మంత్రివర్గంలో పదవులు ఇవ్వాల్సి వచ్చింది. 61 మంది మంత్రులతో అంజయ్య భారీ మంత్రివర్గాన్ని హాస్యాత్పదంగా జంబో మంత్రివర్గమని పిలిచేవారు అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఇద్దరు యువ తిరుగుబాటు రాజకీయ నాయకులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నారా చంద్రబాబు నాయుడు ప్రాముఖ్యతను పొందినారు ఈ సమయంలో ఎన్టీఆర్ రాజ్యసభ సభ్యునిగా చేయాలని ప్రతిపాదన చేసినారు అంజయ్య పి జనార్దన్ రెడ్డి గురు విశాఖపట్నం విజయవాడలో మున్సిపల్ ఎన్నికలలో అధికార పార్టీ ఓడిపోయిన తర్వాత టీ అంజయ్య తన పార్టీలోని కొంతమంది మంత్రులతో సహా ప్రత్యర్థులను ఎదుర్కొన్నాడు మంత్రుల సభ్యులను తగ్గించాలని అధిష్టాన వర్గం ఒత్తిడి తీగ తొలగించిన వారికి పదవులు ఇచ్చి సంస్కృతి పరచడానికి అనేక నిరుపయోగమైన కార్పొరేషన్లను సృష్టించడానికి అసమతి దారుల విలాసాల కోసం హెలికాప్టర్లు కార్లు వంటి వాటి మీద ఖర్చు చేసినాడు అంజయ్య ప్రభుత్వం లో కూడా 1982 కల్లా అసమతి వర్గం పెరిగిపోయిన ఫిబ్రవరి 13న పదవి నుంచి కోరినప్పుడు అతను తన పదవికి రాజీనామాను ఏడు రోజుల తర్వాత 20 ఫిబ్రవరి 1982 రోజున అధికా రికంగా ఇచ్చినాడు అతను అధిష్టాన వర్గ ఆదేశానుసారం నుంచి ముఖ్యమంత్రి పదవి నుండి వైదొలగవలసి వచ్చింది అనుచరులేని నాయకుడిగా అతను అనూహ్యమైన ప్రజల సానుభూతిని పొందగలిగినాడు ముఖ్యమంత్రిగా తన చివరి బహిరంగ ప్రదర్శనలో అతను రాజీనామా చేయడానికి ముందు



రోజు 30 వేల మంది ప్రజలు పాల్గొన్నారు 24 ఫిబ్రవరి 1982 రోజున భవనం వెంకటరామిరెడ్డి అంజయ్య స్థానంలో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించినాడు అంజయ్య ముఖ్యమంత్రి కాగానే చేసిన ముఖ్యమైన పనులలో పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు జరిపించడం ఒకటి 1984 పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ లోక్సభ నియోజకవర్గ నుండి గెలిచి మరణించే వరకు పార్లమెంటు సభ్యునిగా పనిచేసినాడు ఆ ఎన్నికలలో రాష్ట్రం నుండి ఎన్నికైన ఆరుగురు కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులను అంజయ్య ఒకడు అవ్వటము విశేషం ఈ కాలంలోనే అంజయ్య కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా రాజీవ్ గాంధీ వర్గంలో పనిచేసినాడు ఈయన తరువాత ఈయన సతీమణి టంగుటూరు మనమ్మ కూడా సికింద్రాబాద్ లోక్సభ నియోజకవర్గ నుండి పార్లమెంటు ఎన్నికైన 2018 నవంబర్ 9న మనం హైదరాబాద్ లో చనిపోయింది ఈరోజు టంగుటూరి అంజయ్య గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగాబాలు గారిచే శ్రమ శక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

సంగారెడ్డి పట్టణం లోని కింది బజార్ చెరువు కట్ట పై జరుగుతున్న బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి,నిర్మల

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ :18 పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు జార్జ్, అశోక్ రెడ్డి, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి కింది బజార్ పెద్ద చెరువు వద్ద బతుకమ్మ పండుగ సంబురాల కోసం చేపడుతున్న ఏర్పాట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల శనివారం రాత్రి పరిశీలించారు. చెరువు కట్ట మొదటి నుంచి చివరి వరకు కాలినడకన తిరుగుతూ లైటింగ్ టవర్లు ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాలపై నిర్వాహకులకు సూచనలు చేశారు. మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు వీలుగా ఆరు చోట్ల ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేయనున్నారు. ఆయా వేదికల వద్ద కళాకారులతో ఆటపాటల కార్యక్రమాలు

నిర్వహించనున్నారు. ఈ ప్రదేశాలను ప్రత్యేక ట్రస్ లైటింగ్‌తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు

చేస్తున్నారు.

అదిలాబాద్ జిల్లా పర్యటన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :18-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ఉట్నూరు మండలంలోని గ్రామం షాంపూర్ లో దుర్గామాత దర్శనం తీసుకున్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి బాలేరావ్ నందకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇన్చార్జి కాంబ్లే బాలాజీ మాదిగ బాలేరావ్ నందకుమార్ మాదిగ గారికి గ్రామం షాంపూ ర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తోటరే అశోక్ మాదిగ మరియు ఉప సర్పంచ్ కౌడేకర్ కేశవ్ గారు నందు కుమార్ మాది గ గారిని సన్మానం చేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇన్చార్జి కాంబ్లే బాలాజీ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాల పోరాటం చేసిన వల్ల ఎస్సీల వర్గీకరణ సాధించుకోవడం జరిగింది ఎస్సీ వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో సాధించుకున్న వర్గీకరణ వల్ల ఈరోజు ఆదిలాబాద్ జిల్లాలో ఎంబిబిఎస్ సీట్లు అత్యధిక గా రావడం జరిగింది మరియు మాదిగ మాదిగ ఉపకులాల అనేక సమస్యలపై మరో పోరాటం చేయుటకు గ్రామ మండల జిల్లా నిర్మాణం చేసి మరో పోరాటానికి సిద్ధపడవలసిందంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి బాలేరావ్ నందకుమార్ మాదిగ స్పష్టం చేయడం జరిగింది. జై భీమ్ జై అన్నబహు జై మందకృష్ణ మాదిగలి

సంగారెడ్డి పట్టణం లోని కింది బజార్ చెరువు కట్ట పై జరుగుతున్న బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి, నిర్మల

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ :18 పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు జార్జ్, అశోక్ రెడ్డి, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి కింది బజార్ పెద్ద చెరువు వద్ద బతుకమ్మ పండుగ సంబురాల కోసం చేపడుతున్న ఏర్పాట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల శనివారం రాత్రి పరిశీలించారు. చెరువు కట్ట మొదటి నుంచి చివరి వరకు కాలినడకన తిరుగుతూ లైటింగ్ టవర్లు ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాలపై నిర్వాహకులకు సూచనలు చేశారు. మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు వీలుగా ఆరు చోట్ల ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేయనున్నారు. ఆయా వేదికల వద్ద కళాకారులతో ఆటపాటల కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ప్రదేశాలను ప్రత్యేక ట్రస్ లైటింగ్‌తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

లాల్ మోహన్ ఘోష్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్



లాల్ మోహన్ ఘోష్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము, 1 జనవరి 1849 రోజున మరణము 18 అక్టోబర్ 1909 రోజున 16వ రాష్ట్రపతి భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు బెంగాలీ న్యాయవాది భారత జాతీయ కాంగ్రెస్ సహ వ్యవస్థాపకుడు గోష్1849లో వెస్ట్ బెంగాల్లోని కృష్ణానగర్ పట్టణంలో పెద్దమనిషి రామ లోచన్ ఘోష్ రెండవ కుమారుడు గా జన్మించినాడు ఘోష్ ప్రవేశ పరీక్షలు మొదటి డివిజన్లో ఉత్తీర్ణుడైన తరువాత 1869 లో న్యాయవాదిగా అర్హత సాధించడానికి ఇంగ్లాండ్ వెళ్ళినాడు అతను 1870 నవంబర్ 19న న్యాయవిద్య అభ్యసించడానికి మిడిల్ టెంపుల్ లో చేరినాడు , 7 జూన్ 1873 రోజున న్యాయవాద వృత్తికి అర్హత పొందినాడు అదే సంవత్సరంలో కలకత్తా బార్లు చేరాడు అతని అన్నయ్య మన్మోహన్ గోష్ కూడా న్యాయవాది భారత దేశంలో పరిస్థితికి రాజకీయ నాయకుడు బెంగాలీలకు సహజంగా ఘోష్ ఇంటిపేరుగా ఉంటుంది రాజకీయ జీవితం గోష్ భారత జాతీయ కాంగ్రెస్ మద్రాస్ సెషన్ 1903 అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు అతని సామాజిక రాజకీయ ఆదర్శాలు ఎక్కువగా విక్టోరియన్ ఇంగ్లాండ్ ఉదారవాద మానవతావాదం నుండి సంక్రమించినాయి అతను భారతదేశ ప్రజలకు ప్రత్యర్థ విద్య ప్రాముఖ్యతను గట్టిగా విశ్వసించినాడు ప్రజలను ఏకదేశంగా ఏకం చేసే శక్తిగా అతను కాంగ్రెస్ మద్రాస్ సెషన్ లో తన రాష్ట్రపతి ప్రసంగంలో భారత దేశంలో తప్పనిసరిగా ప్రాథమిక విద్యను అభ్యసించాలని ఘోష్ ఇంగ్లాండ్ భారతదేశం మధ్య సంబంధాన్ని పెంచుకోవాలని ఎన్నడూ ఆలోచించలేదు కానీ రాజ్యాంగ పద్ధతుల ద్వారా భారతీయులకు బ్రిటిష్ రకం చట్టాలు న్యాయం హక్కులు స్వేచ్ఛగా అభిప్రాయం వ్యక్తం చేయడం వాణిజ్య అవకాశాల ద్వారా హక్కులు పొందడం అవసరమని సేవా ప్రజాస్వామ్య శాసన సంస్థలకు స్వతంత్రత ఉండాలని అతను గట్టిగా విశ్వసించినాడు 18 85 లో ఘోష్ లండన్ లో కొత్తగా సృష్టించిన డిస్ట్ ఫోర్డ్ పార్లమెంటరీ నియోజకవర్గ లిబరల్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలబడ్డాడు అయితే అతను ప్రయత్నంలో విఫలమైనప్పటికీ బ్రిటిష్ పార్లమెంట్ ఎన్నికలలో నిలబడ్డ మొదటి భారతీయుడుగా గుర్తించబడ్డాడు మరణము లాల్మోహన్ గోష్ 1909 అక్టోబర్ 18 వ తేదీన కలకత్తాలో మరణించినాడు నేడు వీడి యొక్క వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడే కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

మహాన్ న్యూస్

రావూరి భరద్వాజ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

రావూరి భరద్వాజ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం రావూరి భరద్వాజ 2012లో జ్ఞానపీఠ పురస్కారాన్ని పొందిన భారతీయ రచయిత జననము, 5 జూలై 1927 మరణము 18 అక్టోబర్ 2013 తెలుగు లఘు కథ రచయిత నవల రచయిత రేడియో రచయితగా పేరు తెచ్చుకున్నాడు గొప్ప భావికుడైన తెలుగు కవి రచయిత రావూరి భరద్వాజ 37 కథా సంపుటాలు 17 నవలలు 6 బాలల మినీ నవలలు ఐదు బాలల కథ సంపుటాలు మూడు వ్యాసాత్మకత సంపుటాలు 8 నాటికలు ఐదు రేడియో కథనాలకు రచించినాడు ఈయన బాల సాహిత్యంలో కూడా విశేష కృషి చలిపాడు సిరి పరిశ్రమలు తెరవెనుక జీవితాన్ని కళ్లకు కట్టినట్టు చిత్రీకరించిన పాకుడు రాళ్లు నవల భరద్వాజ యొక్క రచనగా పరిగణించబడుతుంది ఈయన రచనలలో జీవన సమరం మరో ప్రముఖ రచన జన్మస్థలము, 5 జూలై 1927 తాడికొండ గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశం మరణము 18 అక్టోబర్ 2013 హైదరాబాద్ తెలంగాణ భారతదేశం వృత్తి రచయిత భాష తెలుగు భాష జాతీయత భారతీయుడు పౌరసత్వం భారతీయుడు విద్య ఏడవ గ్రేడు ప్రసిద్ధ రచనలు పాకుడు రాళ్లు ప్రసిద్ధ పురస్కారాలు జ్ఞానపీఠ పురస్కారం దాంపత్య భాగస్వామి కాంతం సంతానం నలుగురు కుమారులు ఒక కుమార్తె తెలుగు రచన ప్రపంచంలో వినూత్న సాహితీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ఘనుడతడు ఆడంబరాలు లేని సాధారణ జీవితం ఆయనది భరద్వాజకు దిగువ మత్స్యతరగతి పేద ప్రజల భాషపై గట్టిపట్టు ఉంది ఒక బీద కుటుంబంలో జన్మించిన భరద్వాజ కేవలం ఉన్నత పాఠశాల స్థాయి వరకే చదువుకున్నాడు ఆ తరువాత కాయ కష్టం చేసి జీవితాన్ని ప్రారంభించాడు చిన్నతనంలో కులాల్లో గడిపిన భరద్వాజ వ్యవసాయ కూలీల కఠినమైన జీవన పరిస్థితులను గమనించేవాడు అప్పుడే పల్లె ప్రజల భాష యాస ఆవేశాలు ఆలోచనలు కోపాలు తాపాలు గమనించిన భరద్వాజ ఆ అనుభవాలను తర్వాత కాలంలో తన రచనలలో నిజమైన పల్లె వాతావరణ ని సృష్టించడానికి వినియోగించుకున్నాడు 2013 అక్టోబర్ 18 తేదీన రావూరి భరద్వాజ తిరిగిరాని లోకాలకు తరలినాడు జీవిత ప్రారంభం, 5 జూలై 1927 రోజున కృష్ణాజిల్లాలోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపంలోని మొగులూరు నాటి హైదరాబాద్ సంస్థానంలోని గ్రామంలో రావూరి కోటయ్య మల్లికాంబ దంపతులకు జన్మించినాడు వీరి విద్యాభ్యాసం 8వ తరగతి వరకు సాగింది తొలినాలలో రావూరి భరద్వాజపై చలం ప్రభావం ఎక్కువగా ఉండేది యుక్త వయసులోనే తినాలి చేరి ఎక్కడవు ప్రెస్లో పని చేయడం ప్రారంభించినాడు 1946లో నెల్లూరులోని జమీన్ రైతు వారపత్రిక సంపాదకవర్గంలో చేరినాడు 1948లో దీనబంధు వార పత్రికకు బాధ్యుడిగా ఉన్నాడు జ్యోతి సమీక్ష అభిసారిక చిత్రశీమా సినిమా యువ పత్రికల్లో 1959 వరకు కొన్నాళ్లు ఫౌంటెన్ పెన్నుల కంపెనీలో సేల్స్ మాన్ గా పని చేసినాడు అక్కడ యజమాని ఆమానుషత్వాన్ని భరించలేక రాజీనామా చేసి ఆకాశవాణి కేంద్రంలో 1959లో ప్రూఫ్ రీడి కళాకారులు చేరి చివరకు 1987లో ప్రసంగ కార్యక్రమాల ప్రయోక్తకగా పదవి విరమణ చేసినాడు వ్యక్తిగత వివరాలు ఇతనికి వివాహం 28 మే 1948 రోజున శ్రీమతి కాంతం గారితో జరిగింది వీరికి ఐదుగురు సంతానం చంద్ర రవీంద్రనాథ్ గోపీచంద్ బాలాజీ కోటేశ్వరరావు పద్మావతి ఇతని భార్య 1986 ఆగస్టు 1వ తేదీన మరణించింది భరద్వాజ 2013

అక్టోబర్ 18 తిరిగిరాని లోకాలకు వెళ్ళినాడు. ఈరోజు రావూరి భరద్వాజ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీ ఐఎఫ్ఎస్సి కోడ్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటిుం

ఆర్కే షణ్ముఖం శెట్టి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

ఆర్కె షణ్ముఖం శెట్టి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం పూర్తి పేరు సర్ రామస్వామి చిట్టి ఆర్ కందస్వామి షణ్ముఖం చెట్టియార్ జననము 17 అక్టోబర్ 1892 రోజున మరణము, 5 మే 1953 రోజున ఒక భారతీయ న్యాయవాది ఆర్థికవేత్త మరియు రాజనీతిజ్ఞుడు ఆయన 1947 నుండి 1948 వరకు భారతదేశపు మొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశాడు ఆయన 1933 నుండి 1935 వరకు భారత కేంద్ర శాసనసభ అధ్యక్షుడిగా మరియు 1935 నుండి 1941 వరకు కొచ్చిన్ రాజ్య దివాన్ గా కూడా పనిచేశాడు ఆర్థిక మంత్రి పదవి కాలం 15 ఆగస్టు 1947 నుండి 17 ఆగస్టు 1948 వరకు దివాన్ 1935 నుండి 1941 వరకు పదవి కాలం కేంద్ర శాసనసభ అధ్యక్షుడు పదవీకాలం సెప్టెంబర్ 1933 నుండి 1935 వరకు భారత సామ్రాజ్య శాసనమండలి సభ్యుడు కేంద్ర శాసనసభ పదవీకాలం 1924 నుండి 1935 వరకు గవర్నర్ జనరల్ ఫస్ట్ హైజాక్స్ ఒకటవ మార్కెట్ ఆఫ్ రీడింగ్ ఈఎఫ్ఎల్ ఫుడ్ ఒకటవ పేర్లఫ్ అలీ ఫ్యాక్స్ ఫ్రీ మెన్స్ ఫ్రీమాన్ థామస్ ఒకటవ మార్కుల షాప్ బిల్డింగ్ నన్ వ్యక్తిగత వివరాలు 17 అక్టోబర్ 1892 రోజున కోయంబత్తూర్ మద్రాసు ప్రెసిడెన్సి బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము, 5 మే 1953 వయసు 60 సంవత్సరములు మరణస్థలం కోయంబత్తూర్ మద్రాస్ రాష్ట్రం భారతదేశంలో పార్టీ స్వరాజ్ పార్టీ జస్టిస్ పార్టీ విద్య మద్రాస్ విశ్వవిద్యాలయం మద్రాస్ క్రిస్టియన్ కళాశాల మద్రాస్ లా కళాశాల వృత్తి శాసనసభ్యుడు వృత్తి న్యాయవాది రాజకీయవేత్త షణ్ముఖం చెట్టియార్ 1892 రోజున కోయంబత్తూర్ లో జన్మించి మద్రాస్ క్రిస్టియన్ కళాశాల మరియు మద్రాస్ లా కళాశాలలో చదువుకున్నాడు విద్య పూర్తి చేసిన తర్వాత షణ్ముఖం రాజకీయాల్లోకి ప్రవేశించి భారత జాతీయవాద స్వరాజ్ పార్టీ మరియు జస్టిస్ పార్టీ రెండింటిలోనూ పనిచేశాడు షణ్ముఖం చిట్టీఆర్ వార్త కేంద్ర శాసనసభకు 1931 నుండి 35 వరకు దాని ఉపరాష్ట్రపతిగా పనిచేసినాడు 1935 ఎన్నికలలో ఓడిపోయిన తర్వాత చెట్టియార్ దక్షిణ భారతదేశంలో తిరిగివచ్చి అక్కడ 1935 నుండి 1941 వరకు కొచ్చిన్ రాజ్యాధికారిక దివాన్ గా పని చేసినాడు 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు భారతదేశపు మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ చెట్టీఆర్ కు బ్రిటిష్ అనుకూల భావాలు ఉన్నాయని అందరికీ తెలిసినప్పటికీ వివాదాస్పదంగా ఆయనను తన ఆర్థిక మంత్రిగా ఎంచుకున్నాడు షణ్ముఖం చిట్టీఆర్, 5 మే 1953 రోజున మరణించినాడు తన ప్రజా జీవితంలో అనేక సామాజిక ఉద్యమాలకు కూడా మమేకమయ్యారు ఆయన తమిళ ఈసై ఉద్యమానికి బలమైన మద్దతు

1947లో షణ్ముఖం చెట్టియార్

దారు 1947 నవంబర్ 26న దేశపు తొలి బడ్జెట్ను పార్లమెంటులో ప్రవేశపెట్టినప్పుడు షణ్ముఖం చెట్టిఅర్ భారతదేశ ఆర్థిక మంత్రిగా ఉన్నాడు బాల్యం షణ్ముఖం చెట్టియార్ 17 అక్టోబర్ 1892 రోజున కోయంబత్తూర్ లోని వాణి గారు వీధిలో కందస్వామి చెట్టిఅర్ కు జన్మించినాడు షణ్ముఖం చెట్టియార్ తాతగారైన రామస్వామి చిట్టిర్ 19వ దశాబ్దం మధ్యలో కోయంబత్తూర్ కు వలస వచ్చినాడు వారి కుటుంబం వ్యాపారంలో ఉండేది మరియు కోయంబత్తూర్ నగరంలో అనేక మిల్లులను కలిగి ఉండేది షణ్ముగం చెట్టిఅర్ కోయంబత్తూర్ లో తన పాఠశాల విద్యను అభ్యసించినాడు ఆయన మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో అర్థశాస్త్రం చదివి మద్రాస్ లా కాలేజీలో నుండి న్యాయ శాస్త్రంలో పట్టభద్రుడు అయ్యాడు పట్టభద్రుడు అయ్యాక శంముగం చెట్టిఅర్ న్యాయవాద వృత్తిలో చేరలేదు దానికి బదులుగా ఆయన కుటుంబ వ్యాపారాన్ని చూసుకొని కొంతకాలం తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించినాడు షణ్ముఖం చెట్టిఅర్ జస్టిస్ పార్టీలో చేరి 1917 లో కోయంబత్తూర్ పురపాలక సంఘంలో కౌన్సిల్గా అయ్యాడు ఆ వెంటనే ఆయన కోయంబత్తూర్ పాలనలో కొన్ని సంస్కరణలను తీసుకువచ్చిన ఘనత చెట్టిఅర్కు దక్కింది 1920లో షణ్ముఖం చెట్టిఅర్ మద్రాసు రెసిడెన్సి శాసనమండలి ఎన్నికలలో పాల్గొని మద్రాస్ శాసనమండలికి ఎన్నికయ్యారు ఆయన 1920 నుండి 1922 వరకు మద్రాస్ శాసనమండలి సభ్యుడుగా పనిచేసినడు ఆ తర్వాత రాజీనామా చేసినాడు ఆయన స్వరాజ్ పార్టీలో చేరారు మరియు 1924లో భారత సామ్రాజ్య శాసనమండలి యొక్క కొత్తగా ప్రారంభించబడిన దిగువ సభ అయిన కేంద్ర శాసనసభకు ఎన్నికయ్యాడు 1929 మరియు 1932లో జెనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సదస్సులో భారతీయ యజమానులకు ప్రాతినిధ్యం వహించినాడు ఆయన 1932 లో పుట్టవాలో జరిగిన ఇంపీరియల్ ఎకనామిక్ కాన్ఫరెన్స్లో భారత ప్రతినిధిగా ఉన్నాడు 1932 లో షణ్ముఖం చెట్టిఅర్ కేంద్ర శాసనసభకు డిప్యూటీ ప్రెసిడెంట్ గా నియమితులు అయ్యారు మరియు 1934లో సర్ ఇబ్రహీం రహీముల్లా తర్వాత ప్రెసిడెంట్ గా నియమితులయ్యాడు షణ్ముఖం చెట్టిఅర్ 1935 వరకు ప్రెసిడెంట్గా పని చేసినాడు 1935 ఎన్నికలలో ఓడిపోయిన తర్వాత ఆయన కేంద్ర శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయవలసి వచ్చింది కేంద్ర శాసనసభ్యుడిగా ఆయన పదవీకాలం చెట్టియార్ నో తన దత్త పుత్రుడు అని కూడా పేర్కొన్నారు 1953 మే 3న తీవ్రమైన గుండెపోటుకు గురి అయ్యాడు 1953 మే 5వ తేదీ సాయంత్రం వచ్చిన రెండవ గుండెపోటుతో ఆయన మరణించినాడు ఈరోజు షణ్ముఖం గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్ణాటక మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమకారుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

అఖిలభారత చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు పెద్దలు కర్నాటి మనోహర్ గారిని కలిసిన ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పున్న గణేష్ నేత

గౌరవ పెద్దలు ఎల్బీనగర్ పద్మశాలి సంఘం మార్గదర్శకులు మరియు అఖిలభారత చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ అన్న గారిని కలిసిన పున్న గణేష్ నేత విషయం దసరా మేళ సందర్భంగా అన్నగారిని ఆహ్వానించడం జరిగింది తేదీ, 1,11,2026, రోజున 24 సంవత్సరముల దసరా మేళ కార్యక్రమానికి పెద్దలు గౌరవ కర్నాటి మనోహర్ అన్న గారిని ఆహ్వానించడం జరిగింది ఎల్బీనగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జింకల పార్కులో నిర్వహించబడుతున్న దసరా మేల కార్యక్రమానికి అన్నగారిని ఆహ్వానించడం జరిగింది మరియు అన్నగారు ప్రతి సంవత్సరం దసరా మేళా కార్యక్రమంలో పద్మశాలి సమాజానికి భోజన సదుపాయాలు కల్పిస్తున్నందుకు అన్నగారికి అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ అన్నగారి కుటుంబ సభ్యులకు మరియు వారి కూతుర్లు వారి అల్లుళ్లు వారి ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్ సతీమణి కర్నాటి చైతన్య మనోహర్ అన్నగారి భార్య కర్నాటి మీనాక్షి గారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది అన్నగారు ప్రతి సంవత్సరం దసరా మేళా సందర్భంగా జింకల పార్కులో నిర్వహించబడుతున్న దసరా మేళాకు సుమారు 5000 నుండి 6000 మంది పద్మశాలి సమాజానికి నేత సమాజానికి చేనేత సమాజానికి వారు రుచికరమైన భోజనములు వండి వడ్డించి ప్రతి సంవత్సరం చికెన్ తో పాటు ఎగ్ కర్రీ వివిధ రకాల వంటకాలతో అందరినీ సంతోషపరుస్తూ అందరి ఆశీర్వాదాలు పొందుతున్న కర్నాటి మనోహర్ అన్న గారి కుటుంబానికి మరియు కర్నాటి మనోహర్ అన్నగారి భార్య స్వర్గీయ కర్నాటి కళావతి వదిన గారి జ్ఞాపకార్థం వారి అమ్మానాన్న కర్నాటి చంద్రయ్య కర్నాటి చుక్కమ్మ గారి జ్ఞాపకార్థం వారి ఆశీస్సులతో వారి దీవెనలతో మనోహర్ అన్నగారు ప్రతి సంవత్సరం ఎల్బీనగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా మేల కార్యక్రమంలో భోజనాలను అందరికీ వండించి వడ్డించి వారి కుటుంబ సభ్యులు రెండు రోజులు ఇక్కడనే బస చేసి పండుకొని మా అందరికీ రుచికరమైన భోజనాలు అందిస్తున్న కర్నాటి మనోహర్ అన్నగారికి మరియు వారి కుమారుడు కర్నాటి చంద్రకాంత్ గారికి మరియు వారి నలుగురు అల్లుళ్ళు, క్యాస నవీన్ గారు పెద్దల్లుడు భారత పృధ్విరాజ్ రెండవ అల్లుడు కటికల ధనుంజయ మూడవ అల్లుడు పాలది రాకేష్ నాలుగవ అల్లుడు వీరందరికీ మా ఎల్బీనగర్ పద్మశాలి సంఘం తరఫున అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు తెలుపుతూ అన్నగారి కర్నాటి వంశానికి కర్నాటి కుటుంబానికి నలుగురు కూతుళ్లు నలుగురు అల్లుళ్లకు మా ఎల్బీనగర్ పద్మశాలి సంఘం తరఫున అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ మరియు దసరా పండుగ సందర్భంగా మీ అందరికీ దసరా శుభాకాంక్షలు తెలుపుతూ ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పున్న గణేష్ నేత మీ అందరికీ అభినందనలు తెలుపుతున్న మరొక్క నాయకుడు దసరా మేల కమిటీ చైర్ పర్సన్ కౌకుంట్ల రవితేజ తెలియపరుస్తూ మీ అందరికీ అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ పున్న గణేష్ నేత మరియు కౌకుంట్ల రవితేజ అన్నగారిని మహేశ్వరంలోని కర్నాటి కళా కాంప్లెక్స్ లో కలిసిన వారిలో ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పున్న గణేష్ నేత మరియు మేళ కమిటీ చైర్పర్సన్ కౌకుంట్ల రవితేజ ప్రధాన కార్యదర్శి పెద్దలు గడ్డం లక్ష్మీనారాయణ పడాల రవీందర్ జిల్లా జగన్నాథం మాకం గోపాల్ నేత తదితరులు కలవడం జరిగింది అన్న గారిని కలిసినందుకు మా అందరికీ వంద ఏనుగుల బలం చేకూరిందని చెప్పడానికి మేళా కమిటీ చైర్ పర్సన్ కౌకుంట్ల రవితేజ తెలియపరుస్తా ఉన్నాడు జై మార్కండేయ జై జై మార్కండేయ జై పద్మశాలి. జై జై పద్మశా

దుబ్బాకలో కనుల పండువగా సద్దుల బతుకమ్మ వేడుకలు!

పూల పండుగలో పాల్గొన్న మహిళలు..

బతుకమ్మ పాటలు, ఆటలతో మార్మోగిన ప్రాంగణాలు

మహాన్ న్యూస్, దుబ్బాక,అక్టోబర్ 18: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు దుబ్బాకలో మండల పరిధిలోని పల్లెల్లో అంగరంగ వైభవంగా,కనుల పండుగగా జరిగాయి. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ సంబరాలను అంబరాన్నంటించారు. సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడిపాడారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గునుగు, తంగేడు తదితర పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు వలయాకారంగా చేరి, సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపిస్తూ సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయత, ఐక్యత, ప్రకృతితో ముడిపడిన జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ వేడుకలు పట్టణంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. చిన్నారులు, యువతులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకల ప్రాంగణాలు సందడిగా మారాయి. పూల సౌందర్యం, సంప్రదాయ పాటలు, కోలాటాలతో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను నిమజ్జనం చేసి, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే సద్దుల బతుకమ్మ వేడుకలు దుబ్బాకలో ప్రజల మధ్య ఐక్యతను, ఆత్మీయతను చాటిచెప్పాయి. మహిళల ఉత్సాహం, బతుకమ్మల అందాలతో పట్టణమంతా పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

జై మాతా దీ! జై దుర్గా మాతా!...

అక్టోబర్ 18 ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767 అమ్మవారి ఆశీస్సులు పటాన్చెరువు పట్టణ ప్రజలందరిపై ఉండాలి.. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి!.. దేవీ శరన్నవరాత్రుల వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న మాద్రి పృథ్వీరాజ్ గారు. పటాన్చెరు నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పటాన్చెరు పట్టణంలోని బండ్లగూడ, శ్రీరామ్ నగర్, జె.పి. కాలనీ, నర్ర బస్తీ, పోచారం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించిన మాద్రి పృథ్వీరాజ్ గారు, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక

పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషాలు

వెల్లివిరియాలని ఆకాంక్షించారు. భక్తి, ఆధ్యాత్మికతతో ఉట్టిపడుతున్న నవరాత్రి వేడుకల్లో భక్తులతో కలిసి పాల్గొని పండుగ శోభను మరింత పెంచారు.

మహాన్ న్యూస్

శ్రీ అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి గంగా నీళ్ల జాతరలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు.

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ : 18-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి గంగా నీళ్ల జాతర సందర్భంగా మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు తన సతీమణి అల్లోల విజయలక్ష్మి గారితో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి గంగా నీళ్ల జాతరను పురస్కరించుకుని ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కొంగుబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా ప్రసిద్ధిగాంచిన అడెల్లి మహా పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నిర్మల్ మండలంలోని ఎల్లపెల్లి గ్రామంలో కొలువైన దుర్గామాత అమ్మవారిని కూడా మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులు పాడిపంటలతో ఆనందంగా ఉండాలని, ప్రజలందరికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అల్లోల మురళీధర్ రెడ్డి ప్రాముఖ పరిశ్రమిక వేత, అల్లోల సురేందర్ రెడ్డి, మాధవ్ రావు మండల అధ్యక్షులు, నారాయణ రెడ్డి చైర్మన్, మాణిక్ రెడ్డి చైర్మన్,మహిపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ, రాజు మాజీ సర్పంచ్, చెంద్రశేఖర్ (చందు) మాజీ టెంపుల్ చైర్మన్, ముడుసు సత్యనారాయణ డీసీసీ అధికార ప్రతినిధి, మలేష్ మండల అధ్యక్షులు, మేదరం ప్రదీప్ కోప్షన్ మెంబెర్, శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్, కొప్పుల శ్రీధర్ మాజీ వైస్ చైర్మన్, సుధాకర్ మాజీ కౌన్సిలర్, గంగారెడ్డి మాజీ ఆత్మ చైర్మన్, ఎ. గంగారెడ్డి మాజీ సర్పంచ్, రవి, వినయ్, ఆలయ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకుని మొక్కులు.. ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :18-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. భైంసా పట్టణంలోని ప్రసిద్ధ గట్టు మైసమ్మ ఆలయాన్ని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,

ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. గట్టు మైసమ్మ అమ్మవారి ఆలయం స్థానిక భక్తులకు విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పుణ్యక్షేత్రంగా నిలుస్తోంది. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా భక్తులు తమ భక్తిభావాన్ని చాటుకుంటారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆయన ఆలయ దర్శనం సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

హరీష్ రావుతో పొద్దటూరు బీఆర్ఎస్ నాయకుల ఆత్మీయ భేటీ

పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం.. నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి ముచ్చటలి

చేవెళ్ల అక్టోబర్ 18 మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీపాల్ శంకర్‌పల్లి మండలం పొద్దటూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో ఆత్మీయంగా ముచ్చటించి, పార్టీ పరిస్థితులు, గ్రామస్థాయి కార్యకలాపాలపై చర్చించారు. ఈ సందర్భంగా హరీష్ రావు నాయకులు, కార్యకర్తలతో ఆప్యాయంగా మాట్లాడి, పార్టీ బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని దిశానిర్దేశం చేశారు.
ఈ భేటీలో పొద్దటూరు బీఆర్ఎస్ నాయకులు నక్క మాణిక్యం, నక్క గోపాల్, బూద్దుల యాదయ్య, బుద్దుల రాములు, బుద్దుల మల్లేశ్, బూద్దుల రామ్ చంద్రయ్య శ్రీకాంత్, బూద్దుల యాదయ్య (పీజీ), బూద్దుల మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ముందుగా రామచంద్రపురం గ్రామ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు.

అక్టోబర్ 18 ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767 ఈరోజు రామచంద్రపురం మందుముల శ్రీనివాస్ నగర్ కాలనీ లో రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారి అధ్యక్షతనలో పిఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హంగు ఆర్భాటాలతో సండే మార్కెట్ లో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి.మహిళలు బతుకమ్మ ఆడుతూ, బతుకమ్మ పాడుతూ సందడి చేసి,అట్టహాసంగా వేడుకలు జరుపుకున్నారు. ఉత్తమ మొదటి మూడు(3) బతుకమ్మలకు కానుకలుగా 6 తులాల వెండి పాత్ర ,4 తులాల వెండి పాత్ర,2 తులాల వెండి పాత్ర లు తాజా మాజీ కార్పొరేటర్ గారు బతుమతులు అందచేసారు. మొదటి ఉత్తమ బతుకమ్మ గా 6 తులాల వెండి పాత్ర పొందిన శారద గారు, రెండవ ఉత్తమ బతుకమ్మ గా 4 తులాల వెండి పాత్ర పొందిన రేణుక గారు మూడవ ఉత్తమ బతుకమ్మ గా 2 తులాల వెండి పాత్ర పొందిన ప్రమీల గారు.ద

అడెల్లి పోచమ్మ తల్లి గంగానీళ్ల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ : 18-10-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. బిఅడెల్లి శ్రీ పోచమ్మ తల్లి గంగానీళ్ల జాతరలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడెల్లి నుంచి గోదావరి నదిలో శుద్ధి చేసిన అమ్మవారి ఆభరణాలను దిలావర్‌పూర్ మీదుగా తీసుకువస్తున్న సమయంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు వాటికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వయంగా అమ్మవారి ఆభరణాలను తలపై ఎత్తుకొని, పాదయాత్రగా ముందుకు సాగుతూ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (సీసీర్) సంస్థ ఫౌండర్ చైర్మన్ శ్రీ మంచి కట్ల అనిల్ కుమార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు....



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక నుండి ప్రత్యేకంగా మహా న్యూస్ ఎడిటర్ చీఫ్ ఎడిటర్ నిర్మల్ జిల్లా రిపోర్టర్ మహా న్యూస్ రిపోర్టర్ మొత్తం ప్రతినిధులు అందరు కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము తేదీ : 18-10-2026 నిర్మల్ జిల్లా నల్లోల్లా లక్ష్మణ్. మీరు మరింత ఆరోగ్యంగా, ఉత్సాహంగా, విజయవంతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం...

కూన శ్రీశైలం గౌడ్ కు ఆహ్వానం పలికిన పలు మండపాల నిర్వహకులు.

మహాను న్యూస్ అక్టోబర్ 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. కుత్బుల్లాపూర్ లో నవరాత్రుల ఉత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని గిరి నగర్ రంగారెడ్డి నగర్ చింతల్ గణేష్ నగర్ డివిజన్లో పలు దుర్గాదేవి మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్

పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ సందర్శించే దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గాడు మాట్లాడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజల అందరి పై ఉండాలని కుటుంబాలు సుఖ సంతోషాలతో వెల్లి విరయాలని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు అనంతరం మండపాల కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడును శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో స్థానిక మండపాల నిర్వాకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భవాని దీక్ష మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లాల్ మోహన్ ఘోష్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్



లాల్ మోహన్ ఘోష్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము, 1 జనవరి 1849 రోజున మరణము 18 అక్టోబర్ 1909 రోజున 16వ రాష్ట్రపతి భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు బెంగాలీ న్యాయవాది భారత జాతీయ కాంగ్రెస్ సహా వ్యవస్థాపకుడు గోష్1849లో వెస్ట్ బెంగాల్లోని కృష్ణానగర్ పట్టణంలో పెద్దమనిషి రామ లోచన్ ఘోష్ రెండవ కుమారుడు గా జన్మించినాడు ఘోష్ ప్రవేశ పరీక్షలు మొదటి డివిజన్లో ఉత్తీర్ణుడైన తరువాత 1869 లో న్యాయవాదిగా అర్హత సాధించడానికి ఇంగ్లాండ్ వెళ్ళినాడు అతను 1870 నవంబర్ 19న న్యాయవిద్య అభ్యసించడానికి మిడిల్ టెంపుల్ లో చేరినాడు , 7 జూన్ 1873 రోజున న్యాయవాద వృత్తికి అర్హత పొందినాడు అదే సంవత్సరంలో కలకత్తా బార్లు చేరాడు అతని అన్నయ్య మన్మోహన్ గోష్ కూడా న్యాయవాది భారత దేశంలో పరిస్థితికి రాజకీయ నాయకుడు బెంగాలీలకు సహజంగా ఘోష్ ఇంటిపేరుగా ఉంటుంది రాజకీయ జీవితం గోష్ భారత జాతీయ కాంగ్రెస్ మద్రాస్ సెషన్ 1903 అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు అతని సామాజిక రాజకీయ ఆదర్శాలు ఎక్కువగా విక్టోరియన్ ఇంగ్లాండ్ ఉదారవాద మానవతావాదం నుండి సంక్రమించినాయి అతను భారతదేశ ప్రజలకు ప్రత్యర్థ విద్య ప్రాముఖ్యతను గట్టిగా విశ్వసించినాడు ప్రజలను ఏకదేశంగా ఏకం చేసే శక్తిగా అతను కాంగ్రెస్ మద్రాస్ సెషన్ లో తన రాష్ట్రపతి ప్రసంగంలో భారత దేశంలో తప్పనిసరిగా ప్రాథమిక విద్యను అభ్యసించాలని ఘోష్ ఇంగ్లాండ్ భారతదేశం మధ్య సంబంధాన్ని పెంచుకోవాలని ఎన్నడూ ఆలోచించలేదు కానీ రాజ్యాంగ పద్ధతుల ద్వారా భారతీయులకు బ్రిటిష్ రకం చట్టాలు న్యాయం హక్కులు స్వేచ్ఛగా అభిప్రాయం వ్యక్తం చేయడం వాణిజ్య అవకాశాల ద్వారా హక్కులు పొందడం అవసరమని సేవా ప్రజాస్వామ్య శాసన సంస్థలకు స్వతంత్రత ఉండాలని అతను గట్టిగా విశ్వసించినాడు 18 85 లో ఘోష్ లండన్ లో కొత్తగా సృష్టించిన డిస్ట్ ఫోర్డ్ పార్లమెంటరీ నియోజకవర్గ లిబరల్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలబడ్డాడు అయితే అతను ప్రయత్నంలో విఫలమైనప్పటికీ బ్రిటిష్ పార్లమెంట్ ఎన్నికలలో నిలబడ్డ మొదటి భారతీయుడుగా గుర్తించబడ్డాడు మరణము లాల్మోహన్ గోష్ 1909 అక్టోబర్ 18 వ తేదీన కలకత్తాలో మరణించినాడు నేడు వీడి యొక్క వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడే కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

పోతిరెడ్డిపల్లిలో వైభవంగా శ్రీ దుర్గాభవాని శరన్నవరాత్రి ఉత్సవాలు

లిఅమ్మవారిని
దర్శించుకుని ప్రత్యేక పూజలు
నిర్వహించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్....

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ :18 సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లిలో కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన శ్రీ దుర్గాభవాని శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, కౌన్సిలర్ పొన్న దశరథ్ రెడ్డి, విఠల్, చిక్కుల మల్లేశం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పరమేష్ యాదవ్ ఆధ్వర్యంలో రామచంద్రపురం 268 డివిజన్ పరిధిలోని రాయసముద్రం చెరువు వద్ద అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

అందరికీ నమస్కారం ????

అక్టోబర్ 18 ఎం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767 తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేశ్ యాదవ్ ఆధ్వర్యంలో డీజే,ఆటపాటలతో రామచంద్రాపురం 268 డివిజన్ లోని రాయసముద్రం చెరువు వద్ద ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు నియోజవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి గారు, పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి గారు హాజరయ్యారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపం అని పూలనే దైవంగా పూజించే ఈ ప్రకృతి పండుగ ఇంత గొప్ప గా జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,సీనియర్ నాయకులు కుమార్ గౌడ్,జగన్నాథ్ రెడ్డి,పెద్ద రాజు,శ్రీకాంత్ రెడ్డి,నవీన్ గౌడ్,రాములు యాదవ్,జైపాల్,విశాల్,పార్టీ నాయకులు,ప్రజలు, కార్యకర్తలు,ముఖ్యం గా పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

తెలంగాణ బతుకమ్మ ప్రపంచానికే ఆదర్శం

: ఎమ్మెల్యే చింత ప్రభాకర్

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ :18 తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను దేశంలో మరెక్కడా లేని విధంగా ప్రత్యేకంగా జరుపుకుంటామని, తెలంగాణలో నిర్వహించే బతుకమ్మ వేడుకలు ప్రపంచానికే ఆదర్శమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లిలో కౌన్సిలర్ దశరథ్ రెడ్డి , 32వ వార్డు కౌన్సిలర్ అశ్విని నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పూలను పూజించే గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు తెలంగాణ ప్రజల సొంతమని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మహిళలు బతుకమ్మలు ఆడుతూ, పాటలు పాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, మల్లేశం, కౌన్సిలర్లు దశరథ్ రెడ్డి, పొన్న రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న స్విజర్లాండ్ యువతి నతాలి

మహాన్ న్యూస్,దుబ్బాక, అక్టోబర్ 18: తెలంగాణ బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డులో సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో విదేశీరాలు అయిన సుజర్ ల్యాండ్ యువతి నతాలి పాల్గొని బతుకమ్మ ఆడారు.దుబ్బాక కు చెందిన ప్రమీల కొన్ని సంవత్సరాల నుండి స్విజర్లాండ్ లో ఉంటుంది. తెలంగాణలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు కావడంతో ప్రమీల తను తన స్వగ్రామమైన దుబ్బాకకు తన స్నేహితురాలైన నతాలిని దుబ్బాకకు తీసుకువచ్చి బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా స్విజర్లాండ్ యువతి నతాలి మాట్లాడుతూ.. తన స్నేహితురాలైన ప్రమీల తనను సద్దుల బతుకమ్మ పండుగకు స్విజర్లాండ్ నుండి ఇండియాకు తీసుకువచ్చి దుబ్బాక కు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు.రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను పేర్చడం బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం తనకు చాలా సంతోషాన్ని కలిగించిందని నతాలి అన్నారు. అనంతరం17 వార్డులోని మహిళలతో నతాలి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మహిళలతో కలిసి ఆమె బతుకమ్మ ఆడారు. బతుకమ్మ సంబరాల్లో 17వ వార్డు మహిళలు ఆమెతో కలిసి బతుకమ్మ ఆడుతూ సంతోషంగా పాల్గొన్నారు.

కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

కనీస వేతనాలు రూ.42000/-లకు పెంచాలి

కార్మికుల హక్కుల సాధనకు జన్ జీ తరహా ఉద్యమాలు

అక్టోబర్ 25 26 తేదీలలో హైదరాబాద్ లో మల్టిపుల్ డేస్ మహాధర్నా

డిసెంబర్ 1 2 3 తేదీలలో ఢిల్లీ ఆక్యూ పై

సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిమేల మానిక్

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 18.. కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ జోరుగా గుర్తించాలని కనీస వేతనం 42 వేలకు పెంచాలని సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. ఈరోజు నారాయణఖేడ్ లోని సిఐటియు కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు తీవ్రంగా నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని అన్నారు. లేబర్ కోడ్స్ తో కార్మికులు కట్టు బానిసలుగా మారే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఉద్యోగ భద్రత హక్కులు సంక్షేమం లేకుండా పోతాయని అన్నారు. లేబర్ కోడ్స్ రద్దు కోసం జన్ జీ తరహా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా అంగన్వాడి ఆశా ఐకెపి వివోఏ మధ్యాహ్న భోజనం ఉపాధి హామీ గ్రామపంచాయతీ మున్సిపల్ మిషన్ భగీరథ విద్యుత్ కార్మికులతో తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 42,000 పెంచాలని, ఈఎస్ఐ పీఎఫ్ ఓటివంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగం ఆటో హమాలి భవన నిర్మాణం కార్మికులకు సమగ్రమైన చట్టం లేదని అన్నారు. ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి అన్నారు అసంఘటితరం కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు.. కార్మికులు హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాల తప్ప మరో మార్గం లేదని అన్నారు. అక్టోబర్ 25 26 తేదీలలో దేశవ్యాప్తంగా రాష్ట్ర రాజధానులలో మల్టిపుల్ డేస్ మహాధర్నాలు నిర్వహించడం జరుగుతుందని, డిసెంబర్ 1 2 3 తేదీలలో దేశ రాజధానిలో ఢిల్లీ ఆక్యూ పై లక్షలాది మంది కార్మికులతో తో ఉంటుందని అన్నారు. వీటిలో కార్మికులు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిఐటియు నారాయణఖేడ్ ఏరియా ఇంచార్జ్ ఎన్ రమేష్ నాయకులు కాన్సిరాం సంతోష్ గౌతమ్ అరుణ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు..

వైరాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

వైరా ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 18 ఈరోజు వైరాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క ని వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ , 13వ వార్డు కౌన్సిలర్ ముళ్లపాటి విజయ సీతారాములు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి తమ అభిమానం, గౌరవాన్ని చాటుకున్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పట్టణ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై నాయకులు చర్చించినట్లు సమాచారం. ఈ మర్యాదపూర్వక భేటీతో వైరా ప్రాంత అభివృద్ధికి సంబంధించిన అంశాలకు ప్రాధాన్యత లభిస్తుందని స్థానిక నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. వైరా పట్టణ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ నాయకులు పేర్కొన్నారు.

దేవేందర్ నగర్ శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్.

మహాను న్యూస్ అక్టోబర్ 18 విలేకర్ కుర్ర రవీందర్ గౌడ్. కుత్బుల్లాపూర్:- మహాదేవపురం డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్ శివాజీ సేవ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ఈరోజు పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడును శాలువాతో ఘనంగా సత్కరించారు . మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్ మెదక్ జిల్లా బస్వాపూర్ మోహన్ రావు ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన చండీ హోమంలో పాల్గొని నియోజకవర్గ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు బుచ్చారెడ్డి, మోహన్ రావు, శ్రీనివాస్ కమిటీ సభ్యులు వినోద్ సతీష్ ప్రదీప్ కృష్ణ గోపాల్ గౌడ్ నరసింహ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గన్నోరా గ్రామంలో వెల్లివిరిసిన భక్తి పారవశ్యం

- దుర్గమ్మ తల్లి దుర్గాష్టమి వేడుకలు అంగరంగ వైభవం

మహాన్ న్యూస్ తెలుగు దిన పత్రిక..తేదీ:18-10-2026 ముథోల్ మండల ప్రతినిధి, కత్తి దశరథ్ నిర్మల్ జిల్లా నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గం గన్నోరా గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో, అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామ ఆరాధ్య దైవం, భక్తుల ఇలవేల్పు అయిన శ్రీ దుర్గమ్మ తల్లి ఆలయంలో ఎనిమిదవ రోజైన దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక పూజలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం గాన్నోరా మహిళల ప్రత్యేక పూజలు: ఉదయం వేళలో గన్నోరా గ్రామానికి చెందిన మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, పూలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం చేసి తమ కుటుంబాల సుఖ సంతోషాల కోసం ప్రార్థించారు. సాయంత్రం అమ్మవారి మహా అలంకరణ - భక్తుల జయజయధ్వానాలు: సాయంత్రం గన్నోరా గ్రామంలో దుర్గమ్మ తల్లికి శాస్త్రోక్తంగా మహా అభిషేకం, విశేష పుష్పాలంకరణ, వస్త్రాలంకరణ నిర్వహించారు. వందలాది మంది భక్తుల సమక్షంలో అమ్మవారికి మహా మంగళ హారతి ఇచ్చారు. "జై దుర్గమ్మ తల్లి" అంటూ భక్తులు చేసిన జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. అమ్మవారి దివ్య తేజస్సును దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. గ్రామ పెద్దల హాజరు: ఈ పవిత్ర కార్యక్రమంలో గాన్నోరా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, వీడీసీ చైర్మన్ మరియు వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రత్యేక ఆకర్షణగా ఆర్కిష్ట కార్యక్రమం: ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే అర్కిస్టా కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా అమ్మవారి సన్నిధిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనాదిగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో కొనసాగిస్తున్నారు. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమైన గన్నోరా దుర్గమ్మ తల్లి చల్లని దీవెనలు తమపై ఎల్లవేళలా ఉండాలని భక్తులు వేడుకున్నారు

రోడ్డు మూల మలుపుల వద్ద సైన్ బోర్డులను ఏర్పాటు చేయండి సారూ..

మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక.తేది: 18-10-2026. కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రం నుండి వివిధ గ్రామాలకు పార్డీ (బీ), కస్ర, వర్ని నుండి కుప్టీ, మాలేగాం, మాలేగాం, నుండి ధాబాలింగీ, కుబీర్ నుండి భైంసా, పార్డీ నుండి బ్రహ్మేశ్వర్, కుబీర్ నుండి డొడర్న తండా 1,2,4,5, వాశీ బార్డర్ వరకు ప్రతి రోజు దాదాపు వందల వాహనాల రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా రాత్రి సమయంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందికి గురై అనుకో కుండా ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక నైన సంబంధిత(ఆర్, అండ్. బీ) వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పోతిరెడ్డిపల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

అక్టోబర్ 18 ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి. 9966132767 అందోల్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామం పోతిరెడ్డిపల్లి :ఆటపాటలతో సందడి చేసిన ఆడపడుచులు -- పూల పండుగతో వెల్లివిరిసిన సంతోషాలు పోతిరెడ్డిపల్లి గ్రామంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామ మహిళలు, ఆడపడుచులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ సంబరాలు గ్రామ ప్రజల్లో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పాయి. ఈ వేడుకలతో పోతిరెడ్డిపల్లిలో సుఖసంతోషాలు వెల్లివిరిశాయి.

మోకిలలో కోలాహలంగా బతుకమ్మ సంబరాలు

అలరించిన కళాబృందం ఆటపాటలు!

లిఅంబరాన్నంటిన మోకిల బతుకమ్మ సంబరాలు పాల్గొన్న పిఎసిఎస్ ఛైర్మన్, సర్పంచ్!

చేవెళ్ల అక్టోబర్ 18 మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీపాల్ శంకర్పల్లి మండలంలోని మోకిలా గ్రామంలో ఆదివారం నాడు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. మోకిలా పిఎసిఎస్ ఛైర్మన్ గౌండ్ర సత్యం, సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్ ల ఆధ్వర్యంలో నడవకట్టు దగ్గర ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, యువతులు పెద్ద ఎత్తున బతుకమ్మలను పేర్చి తీసుకవచ్చి, ఎంతో ఉత్సాహంగా ఆటపాటలతో వేడుకలను జరుపుకున్నారు. కళాబృందం భూతం రమేష్ వారి ఆటపాటలు, కోలాటాలతో మహిళలను ఎంతో ఉత్సాహపరిచారు. మహిళలు మరియు యువతులు కోలాటాలు ఆడుతుంటే మోకిలా గ్రామం మారుమోగిపోయింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, పిఎసిఎస్ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

హబ్సిపూర్ లో అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ వేడుకలు

సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ శ్రీలత రాంచంద్రారెడ్డి

మహాన్ న్యూస్, దుబ్బాక, అక్టోబర్ 18: దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ గ్రామంలో పువ్వుల పండుగ సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ బాలేంల శ్రీలత రాంచంద్రారెడ్డి, ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తూ ఇలాంటి పండుగలను ఐకమత్యంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నింపాలని, మహిళలందరూ సంతోషంగా, సౌభాగ్యంతో ఉండాలని గ్రామ సర్పంచ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం ఉపసర్పంచ్ ప్రవీణ్ గౌడ్, వార్డు మెంబెర్స్ గ్రామ పెద్దలు, మాజీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

సౌదీ అరేబియాలోని భారతీయులకు అలర్ట్

సౌదీ అరేబియాలో భద్రతాపరమైన ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో భారత రాయబార కార్యాలయం కీలక సూచనలు జారీ చేసింది. సౌదీ ప్రభుత్వం జారీచేసే మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని భారతీయులకు సూచించింది. ప్రమాదం తొలగిపోయేవరకు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని కిటికీలు, అద్దాలు, బాల్కనీలకు దూరంగా సురక్షితమైన గదుల్లోనే ఉండాలని పేర్కొంది. మక్కా, మదీనా, రియాద్, తూర్పు ప్రావిన్సుల్లో అత్యవసర సహాయం కోసం '911' నంబర్‌కు, మిగతా ప్రాంతాల వారు '998' నంబర్‌కు కాల్ చేయాలని భారత ఎంబసీ సూచించింది. ముఖ్యంగా దాడికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని భారత ఎంబసీ హెచ్చరించింది.

సౌదీ అధికారులు అత్యవసర హెచ్చరికల కోసం జాతీయ ముందస్తు హెచ్చరిక వేదిక ద్వారా జారీ చేస్తున్న తాజా మార్గదర్శకాలను గమనించాలని, వాటిని తప్పనిసరిగా పాటించాలని ఆదివారం సూచించింది. అత్యవసర హెచ్చరికలు అందినప్పుడు ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ఉండాలని సౌదీ అధికారులు సూచించారు. ప్రమాదం తొలగిపోయే వరకు భవనంలోని సురక్షిత ప్రాంతానికి వెంటనే వెళ్లాలని, వీలైతే కిటికీలకు దూరంగా ఉన్న లోపలి గదిలో ఉండాలని తెలిపారు. ప్రమాదం ముగిసే వరకు ఇళ్లను లేదా భవనాలను విడిచి బయటకు రావద్దని, బహిరంగ ప్రదేశాలు, కిటికీలు, అద్దాలకు దూరంగా ఉండాలని సూచించారు. బాల్కనీలు, భవనాల పైకప్పులపై నిలబడకూడదని స్పష్టం చేశారు.

బయట ఉంటే ఏం చేయాలి?

హెచ్చరికలు వచ్చిన సమయంలో బయట ఉన్నవారు సమీపంలోని భవనంలోకి వెళ్లాలని లేదా బలమైన రక్షణ కల్పించే గోడ వంటి నిర్మాణం వెనుక ఆశ్రయం పొందాలని సూచించారు. జనసమూహాలు, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని, ఘటనలకు సంబంధించిన ఫోటోలు తీయడం మానుకోవాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. వాహనం నడుపుతున్న సమయంలో అత్యవసర హెచ్చరిక అందితే వంతెనలు, ఎత్తైన భవనాలకు దూరంగా రహదారి పక్కన వాహనాన్ని నిలిపివేయాలని సూచించారు. అధికారుల నుంచి తదుపరి సమాచారం వచ్చే వరకు వారి సూచనలను

పాటించాలని తెలిపారు.

అత్యవసర నంబర్లు ఇవే

ప్రమాదం లేదా ముప్పు ఎదురైనప్పుడు సౌదీ అరేబియాలోని మక్కా, మదీనా, రియాద్, తూర్పు ప్రావిన్స్ ప్రాంతాల్లో 911 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. మిగతా ప్రాంతాల్లో అత్యవసర సహాయం కోసం 998 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ప్రభుత్వ అధికారిక మార్గాల ద్వారా వెలువడే ప్రకటనలు, సూచనలను మాత్రమే అనుసరించాలని భారత రాయబార కార్యాలయం భారతీయులకు విజ్ఞప్తి చేసింది.

రియాద్ విమానాశ్రయంపై దాడితో ఆందోళనలు

యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు సౌదీ అరేబియాపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేస్తున్న నేపథ్యంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి. అక్టోబర్ 10న రియాద్‌లోని కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగిన ప్రాణాంతక దాడిలో ఓ భారతీయుడు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనతో భారత రాయబార కార్యాలయం మరోసారి భద్రతా సూచనలు జారీ చేసింది.

హూతీలకు సౌదీ హెచ్చరిక

మరోవైపు తమ విమానాశ్రయాలతోపాటు ఓడరేవులు, చమురుకేంద్రాలు, పౌర సదుపాయాలపై తక్షణమే దాడులు నిలిపివేయాలని హూతీ రెబల్స్‌కు సౌదీ హెచ్చరిక చేసింది. రియాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కూటమి అధికార ప్రతినిధి మేజర్ జనరల్ తుర్కీ అల్-మల్కీ ఈ మేరకు హెచ్చరిక చేశారు. అభా, నజ్రాన్, జాజాన్ విమానాశ్రయాలపై హూతీలు చేసిన దాడుల వీడియోలను మీడియా ముందు ప్రదర్శించారు. సౌదీలోని విమానాశ్రయాలపై జరిగిన వరుస దాడుల్లో 19మంది ప్రాణాలు కోల్పోగా, 364మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. యెమెన్ పౌరులకు హాని జరగకుండా హూతీల సైనిక స్థావరాలనే తమ బలగాలు దాడులు చేస్తున్నట్లు సౌదీ కూటమి మేజర్ జనరల్ తెలిపారు.

ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారికి శిక్ష తప్పదు

ఓట్లచోరీకి పాల్పడుతున్న ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జజుజ జ్ఞానేశ్ కుమార్ త్వరలోనే చట్టం ముందు నిలవాల్సి వస్తుందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. వారు తమ తప్పులకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గోవాలోని మర్గావ్‌లో జరిగిన కాంగ్రెస్ గోయ్ రఖోన్ యాత్రలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి 2కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించిన రాహుల్ జ్ఞానేశ్ కుమార్ ఓట్ల చోరీకి పాల్పడుతుంటే మోదీ, అమిత్ షా ఆయనకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజ్యాంగాన్ని పరిరక్షించే శక్తి అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్‌లను వదిలిపెట్టేది లేదని రాహుల్ గాంధీ తేల్చిచెప్పారు. "ఓటు చోరీ విషయంలో ఇక ఎలాంటి సందేహాలకు తావులేదు. మోదీ తెరవెనుక ప్రణాళికలు రచిస్తే, అమిత్ షా వాటిని నిర్వహిస్తున్నారు. సీఈసీ అమలు చేస్తున్నారు. మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ మా నుంచి తప్పించుకోలేరు. రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. నాపై 45కు పైగా పరువునష్టం కేసులు ఉన్నాయి. వాటిలో మోదీ, అమిత్ షాలకు సంబంధించిన వ్యక్తులు దాఖలు చేసిన కేసులే ఉన్నాయి. అయితే, ప్రధానమంత్రి ఓటు చోరీకి పాల్పడ్డారని నా ఆరోపణపై ఇప్పటివరకు కేసు నమోదు కాలేదు. ఈ అంశంపై కేసు పెడితే అది పూర్తిస్థాయి న్యాయపరమైన వ్యవహారంగా మారుతుందనే భయంతోనే వెనుకడుగు వేస్తున్నారు. మధ్యప్రదేశ్, హరియాణా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బంగాల్?, అసోంలలో ఓటు చోరీ జరిగిందని

ఆధారాలతో సహా నిరూపించాం. ప్రతిపక్షాలకు చెందిన ఓట్లను తొలగించడం, అధికార పార్టీకి అనుకూలంగా ఓట్లు చేర్చారు. ఓటర్లను ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు మార్చారు. ఇతర రాష్ట్రాల నుంచి ఓటర్లను తీసుకురావడం వంటి అక్రమాలు జరిగాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత మాపై ఉంది"

'అదానీ, అంబానీలకు ప్రయోజనాలు'

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొందరు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని రాహుల్ ఆరోపించారు. గౌతమ్ అదానీ, ముఖేశ్ అంబానీలకు మేలు చేకూర్చేలా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, భూములు, ఇతర ఆర్థిక అవకాశాలను కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రతిఫలంగా ఆయా పారిశ్రామికవేత్తలు ప్రభుత్వానికి ప్రచారం కల్పిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కొందరు బిలియనీర్లకు డబ్బు, కాంట్రాక్టులు, భూములు అందిస్తూ, వారి ద్వారా రాజకీయ ప్రచార ప్రయోజనాలు పొందుతోందని వ్యాఖ్యానించారు. దేశంలో ప్రభుత్వ వ్యవస్థ పనిచేస్తున్న తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు.

'గోవాలో భూములు లాక్కుంటున్నారు'

గోవాలో రైతులు, పేదలకు చెందిన భూములను ప్రభుత్వం లాక్కొని బయటి వ్యక్తులకు అప్పగిస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రాంతీయ మాస్టర్ ప్లాన్ రద్దు నేపథ్యంలో ప్రభుత్వానికి సన్నిహితులైన వారికి భూములు కట్టబెట్టే పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. రాష్ట్ర సహజ సంపద, సాంస్కృతిక వారసత్వాన్ని ఆర్థిక ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. దేశంలో అత్యధిక నిరుద్యోగం ఉన్న రాష్ట్రంగా గోవా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు లేక యువత విదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఉద్యోగ కల్పన వ్యవస్థను బీజేపీ ప్రభుత్వం దెబ్బతీసిందని విమర్శించారు. గతంలో నరేంద్ర మోదీ హయాంలో గుజరాత్ నమూనా గురించి మాట్లాడేవారని, ఇప్పుడు గోవాలో అవినీతి నమూనా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు

'యువతను వెలివేసే వ్యవస్థ'

దేశంలోని విద్యా వ్యవస్థపై కూడా రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. డబ్బు అధికారం లేనివారిని, ఆంగ్లంలో మాట్లాడలేని వారిని ప్రస్తుత వ్యవస్థ పక్కన పెడుతోందని విద్యార్థులతో తన సంభాషణకు సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. లక్షలాది మంది భారతీయ యువతకు విద్యా అవకాశాలు దక్కకుండా చేసే విధానాన్ని విద్యా వ్యవస్థగా పిలవలేమని వ్యాఖ్యానించారు.

మా తీర్పు కాగితాలకే పరిమితం కావాలా?

రుతుక్రమ ఆరోగ్యాన్ని (బహిష్టు పరిశుభ్రత) ప్రాథమిక హక్కులో భాగంగా గుర్తిస్తూ ఇచ్చిన తీర్పు అమలుపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు స్పందించకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం కోరినప్పటికీ ఇప్పటివరకు అవసరమైన వివరాలు అందించకపోవడంపై ప్రశ్నించింది. తదుపరి విచారణ నాటికి కూడా స్పందించకపోతే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించింది. జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం అక్టోబర్ 13న ఈ అంశంపై విచారించింది. బహిష్టు ఆరోగ్యానికి సంబంధించిన ప్రాథమిక హక్కు తీర్పు కేవలం కాగితాలకే పరిమితం కాకూడదని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ కల్పిస్తుందని ధర్మాసనం గుర్తుచేసింది. రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్యం కూడా ఈ హక్కులో భాగమని సుప్రీం కోర్టు ఇప్పటికే ప్రకటించిందని తెలిపింది. సెప్టెంబర్ 1న ఇచ్చిన ఆదేశాల్లో తీర్పులో ప్రస్తావించిన లోపాల్ని పరిశీలించి, వాటిపై తీసుకున్న చర్యల వివరాల్ని తదుపరి విచారణకు సమర్పించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించినట్లు బెంచ్ గుర్తుచేసింది. అయినా కేంద్రం కోరిన సమాచారం ఇవ్వకపోవడంపై కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టు తీర్పులో చెప్పిన అంశాలు కేవలం కాగితాలపైనే ఉంటే, ఈ ప్రాథమిక హక్కును కేంద్రం, రాష్ట్రాలు ఎలా అమలు చేస్తాయని ప్రశ్నించింది.

తీర్పు ప్రాముఖ్యతను అర్థం చేసుకోండి- డిసెంబర్ 14 డెడ్‌లైన్

కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి- ఈ అంశాన్ని కేంద్రం తీవ్రంగా పరిగణిస్తోందని, తీర్పు అమలు తీరుపై వివరాలు ఇవ్వాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్ని కోరినట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు స్పందన రాలేదని ఆమె కోర్టుకు వివరించారు. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం- కేంద్రం కోరినా రాష్ట్రాలు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ తీర్పు ప్రాముఖ్యతను గుర్తించాయని భావిస్తున్నట్లు తెలిపిన ధర్మాసనం- ఆయా రాష్ట్రాలు తీసుకున్న చర్యలకు లిఖితపూర్వక వివరాలు సేకరించాలని కేంద్రాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ సమయంలోనూ కొన్ని రాష్ట్రాలైనా స్పందించలేదని కేంద్రం చెబితే, సంబంధిత రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించింది. చివరిసారిగా అవకాశం ఇస్తూ కేసు విచారణను డిసెంబర్ 14 కు వాయిదా వేసింది. 'మేం తీర్పులో చెప్పిన విషయాలు కేవలం కాగితాలకే పరిమితమైతే, కేంద్రం, రాష్ట్రాలు ఈ ప్రాథమిక హక్కును చిన్నారి బాలికలకు ఎలా అందిస్తాయి? సుదూర ప్రాంతాల్లో రుతుస్రావ పరిశుభ్రత సదుపాయాలు లేక చదువుకు దూరమవుతున్న వేలాది మంది బాలికల సంక్షేమం కోసం ఈ తీర్పు ఇచ్చామని గుర్తించాలి.' అని సుప్రీంకోర్టు తెలిపింది.

పాఠశాలల్లో బాలికల సమస్యలపై దృష్టి

రుతుక్రమ పరిశుభ్రత సమస్యల కారణంగా, సరైన సదుపాయాలు లేనందున ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని బాలికలు చదువును మధ్యలోనే మానేస్తున్నారని సుప్రీం కోర్టు పేర్కొంది. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడటమే తీర్పు ప్రధాన ఉద్దేశాల్లో ఒకటని తెలిపింది. సెప్టెంబర్ 1న ఇచ్చిన ఆదేశాల్లో పాఠశాలల్లో బాలురు, బాలికలకు వేర్వేరుగా ఉండే మరుగుదొడ్లు ఎన్ని ఉన్నాయనే దానితో పాటు, అవి సరిగా ఉన్నాయా లేదా అనే అంశంపై దృష్టి పెట్టాలని స్పష్టం చేసింది. ఇంకా మరుగుదొడ్లకు నీటి సౌకర్యం సరిగా ఉందా లేదా, బాలికలకు ప్రైవసీ, సులభంగా అక్కడికి చేరుకునే సౌకర్యాలు ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో బాలబాలికలకు విడివిడిగా నీటి సదుపాయం కలిగిన 30458 మరుగుదొడ్లను ఇప్పటికే నిర్మించామని కేంద్ర ప్రభుత్వం గతంలోనే అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేసింది. ఇంకా 4236 మరుగుదొడ్ల నిర్మాణం తుది దశలో ఉందని పేర్కొంది. ఇక అంతకుముందు ఈ ఏడాది జనవరి 30న కీలక తీర్పులో కూడా సుప్రీం కోర్టు పలు ఆదేశాలు జారీ చేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు అన్నింట్లోనూ నీటి సౌకర్యంతో కూడిన, వేర్వేరు మరుగుదొడ్లు ఉండాలని స్పష్టం చేసింది. అలానే ప్రతి పాఠశాలలో బాలికలకు శానిటరీ న్యాప్‌కిన్లను ఉచితంగా అందించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. వీటి అమలు తీరుపైనే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వివరాలు కోరింది.

యండమూరి కాలనీకి సిఎంసి నిధులతో మంజూరైన సిసి రోడ్లను ప్రారంభించిన శ్రీ కొలను హనుమంత రెడ్డి.

మహాను న్యూస్ అక్టోబర్ 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మహాదేవపురం 2007 వా డివిజన్ యండమూరి కాలనీలో సీఎం సి నిధుల ద్వారా 60 లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన సిసి రోడ్లను కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించినారు ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ కాలనీలో నూతన సదుపాయాలు మెరుగుపరచడం ప్రజలకు మెరుగైన రవాణా దారి సౌకర్యాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత నిస్తూ కాలనీల సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ సుమన్ భీమ్ రెడ్డి శ్రీకాంత్ అంజిరెడ్డి చంద్రశేఖర్ మల్లేష్ రెడ్డి మైనార్టీ నాయకులు హ్యాపీ ఫరీన ఖాన్ గఫర్ రహీం కలీం శ్రీలత తదితర కాలనీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఈసీని ఎవరూ కాపాడలేరు

రాజకీయ పార్టీలకు డిజిటల్, ప్రింట్ రూపాల్లో చదవగలిగే (రీడబుల్), శోధించగలిగే (సర్చబుల్) రూపాల్లో ఓటర్ల జాబితాలను అందించాలని ఎన్నికల సంఘం నిర్ణయించడంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ఓట్ల దొంగలకు వ్యతిరేకంగా దేశమంతా రోడ్లపైకి వచ్చి పోరాడినదానికి ఫలితంగానే ఈ విజయం దక్కిందని కాంగ్రెస్ ఆదివారం వ్యాఖ్యానించింది. ఇదే సమయంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవి నుంచి తప్పుకోవాలని, ఇంకా వివాదాస్పద ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలన్న తమ డిమాండ్లను పార్టీ మరోసారి గట్టిగా వినిపించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ- ఎన్నికల సంఘాన్ని ఓటర్ల జాబితాలను సెర్చ్ చేయగలిగే రూపంలో అన్ని రాజకీయ పార్టీలకు అందించాలని నిరంతరం కోరుతున్నారని జైరాం రమేశ్ గుర్తుచేశారు. 2018లో మధ్యప్రదేశ్‌లో లక్షలాది బోగస్ ఓటర్లను కాంగ్రెస్ గుర్తించిన తర్వాత ఎన్నికల సంఘం సెర్చ్ చేయగలిగే ఓటర్ల జాబితాలను అందించడం పూర్తిగా నిలిపివేసిందని ఆయన ఆరోపించారు. అప్పటి నుంచి 8 ఏళ్ల పాటు తాము డిమాండ్లు చేస్తున్నా, వాటిని పట్టించుకోవడం లేదని, దీని వల్లనే ఓట్ చోరీకి అవకాశం ఏర్పడిందని విమర్శించారు.

ఓటర్ల జాబితాలపై ఈసీ కీలక నిర్ణయం

2026, అక్టోబర్ 15న ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసిందని జైరాం రమేశ్ తెలిపారు. రెండేళ్ల విరామం తర్వాత 17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో తిరిగి ప్రారంభమైన ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రక్రియ కోసం రాజకీయ పార్టీలకు సెర్చ్ చేయగలిగే రూపంలో ఓటర్ల జాబితాలను అందించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ప్రజలు నిరసనలు తెలియజేస్తున్న నేపథ్యంలోనే ఈసీ నుంచి ఈ ప్రకటన వచ్చిందని వ్యాఖ్యానించారు. ప్రతిసారీ ఓట్ల చోరీ ఆరోపణలు బయటపడినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఏదో ఒక కొత్త విధానాలను అనుసరిస్తోందని జైరాం రమేశ్ విమర్శించారు. చదవగలిగే ఓటర్ల జాబితాలను నిలిపివేయడం, నకిలీ ఓటర్లను చేర్చడం, సర్ ప్రక్రియ వంటివి ఈ కోవలోకే వస్తాయని స్పష్టం చేశారు. ఈసారి మాత్రం అలా కుదరదని హెచ్చరించారు.

రిస్క్‌లో 13 కోట్లకుపైగా ఓట్లు- సీఈసీ తప్పుకోవాల్సిందే

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సూచనల మేరకు నడుచుకుంటూ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల సంఘంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీశారని జైరాం రమేశ్ ఈ సందర్భంగా ఆరోపించారు. ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ తన పదవి నుంచి తప్పుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. సీఈసీ రాజీనామాతోనే సమస్య పరిష్కారం కాదని, ఎన్నికల సంఘం వ్యవస్థను, దాని ఐటీ వ్యవస్థను కూడా సమూలంగా పునర్వ్యవస్థీకరించాలనేదే కాంగ్రెస్ డిమాండ్ అని వెల్లడించారు. సర్ ప్రక్రియ వల్ల సుమారు 13 కోట్ల మందికిపైగా భారతీయుల ఓటు హక్కు ప్రమాదంలో పడిందని రమేశ్ పేర్కొన్నారు. అందుకే ఈ ప్రక్రియను వెంటనే నిలిపివేయాల్సిందిగా కోరారు.

17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఎస్ఆర్

మరోవైపు ఎన్నికల సంఘం ఇటీవల 17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రతి ఏటా నిర్వహించే ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (రూా=) చేపట్టాలని నిర్ణయించింది. ఎస్ఐఆర్‌తో దీనికి సంబంధం లేదు. వచ్చే ఏడాది ప్రారంభంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలు కూడా ఇందులో కొన్ని ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఓటరు జాబితా మార్పు చేర్పులు చేసి తుది జాబితాను జనవరి 4న ప్రచురించనున్నారు. ఎస్ఎస్ఆర్ అనేది ఎన్నికల సంఘం ఏటా నిర్వహించే సాధారణ ప్రక్రియ అని ఒక సీనియర్ అధికారి వివరించారు. ముఖ్యంగా ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో దీనిని చేపడతారని తెలిపారు. ఈ 17 రాష్ట్రాలు, యూటీల్లో సర్ ప్రకియ ఇప్పటికే పూర్తయిందని చెప్పుకొచ్చారు. ఈ ఎస్ఎస్ఆర్ ప్రక్రియలో భాగంగానే తొలిసారిగా రాజకీయ పార్టీలకు డ్రాఫ్ట్, తుది ఓటర్ల జాబితాలను చదవగలిగే రూపంలో హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీల రూపంలో అందించనుంది ఈసీ. ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో అభ్యర్థులకు కూడా ఈ జాబితాల్ని అందించాలని నిర్ణయించింది.

భారత్‌లో 11 లక్షలకుపైగా ఉపాధ్యాయులు కొరత

ప్రపంచవ్యాప్తంగా నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల కొరత ప్రధాన అడ్డంకిగా మారుతోంది. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రకారం 2030 నాటికి పిల్లలందరికీ ప్రాథమిక, మాధ్యమిక విద్యను అందించడం, తక్కువ ఖర్చులో ఉన్నత విద్యను కల్పించడం, ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అందించాలి. అయితే యునెస్కో ఇటీవల విడుదల చేసిన 'గ్లోబల్ రిపోర్ట్ ఆన్ టీచర్స్' నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరత ఈ విద్యావ్యవస్థను కుదిపేస్తోంది. ప్రీ ప్రైమరీ నుంచి సెకండరీ స్థాయి వరకు ప్రతి చిన్నారికి మెరుగైన విద్య అందించాలంటే 2030 నాటికి మరో 5 కోట్ల మంది ఉపాధ్యాయులు అవసరం అని నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 10.7 కోట్ల మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, ప్రతి ఇద్దరు ఉపాధ్యాయులకు అదనంగా మరో ఉపాధ్యాయుడు అవసరమయ్యే పరిస్థితి ఉందని నివేదిక పేర్కొంది.

ఉపాధ్యాయుల నియామకానికి ఏటా రూ.10.14 లక్షల కోట్లు

ఉపాధ్యాయుల కొరతను అధిగమించడానికి కొత్త నియామకాలు చేపట్టడం, ఖాళీలను భర్తీ చేయడం, వేతనాలు చెల్లించడం వంటి వాటికి భారీగా నిధులు అవసరం అవుతాయని యునెస్కో నివేదిక తెలిపింది. 2030 నాటికి విద్య లక్ష్యాల్ని చేరుకోవాలంటే ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు రూ. 10.14 లక్షల కోట్ల నిధులు అవసరం అని అంచనా వేసింది. ఉపాధ్యాయుల కొరత కారణంగా ప్రస్తుతం ఆ వృత్తిలో ఉన్న వారిపై పనిభారం పెరుగుతోంది. దీని వల్ల విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ తగ్గడం, బోధనలో నాణ్యత దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. పేద దేశాలు, ముఖ్యంగా సబ్- సహారా ఆఫ్రికా ప్రాంతంలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని యునెస్కో నివేదిక